# ఆగస్టు 11న ధర్నాలో పాల్గొనండి!
# ఆగస్టు 19, 20 రెండు రోజులు సమ్మె చేయండి!!

**- బిఎస్ఎన్ఎల్ఇయు**

## డిమాండ్స్

1. వేతన సవరణ వెంటనే జరగాలి.
- ❖ పే + 78.2% డి.ఎ. పై ఉన్నతస్థాయి ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి.
- ❖ వేతన ఒప్పందం కాలపరిమితి ఐదు సంవత్సరాలే ఉండాలి.
- ❖ ఇంక్రిమెంటు రేటు బేసిక్ పేలో 5% ఉండాలి.
- ❖ ప్రమోషన్ సందర్భంగా రెండు ఇంక్రిమెంట్లు (బేసిక్ పేలో 10%) కలిపి పే ఫిక్సేషన్ చేయాలి.
- ❖ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలి.
- ❖ పెన్షనర్సుకు 50% డి.ఎ. మెర్జరు అమలుచేయాలి.
- ❖ క్యాజువల్, కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమంగా వేతనం ఇవ్వాలి.

2. ప్రమోషన్ పాలసీ అమలుకు ఆర్డర్స్ ఇవ్వాలి.
3. పే ఎనామలీస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.
4. యాజమాన్యం అనుసరిస్తున్న అసమంజస కార్మిక విధానాలు విరమించాలి.

ఎగ్జిక్యూటివ్స్ వేతన సవరణలో లేని 10 సంవత్సరాల కాలపరిమితిని నాన్-ఎగ్జిక్యూటివ్స్ పై రుద్దేందుకు బిఎస్ఎన్ఎల్‌తో సహా కొన్ని ప్రభుత్వరంగ సంస్థల యాజమాన్యాలు కుట్ర చేస్తున్నాయి. 10 సంవత్సరాల ఒప్పందానికి అంగీకరిస్తేనే ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇస్తామంటున్నాయి. ఈ కుట్రను త్రిప్పికొట్టాలని ప్రభుత్వరంగ సంస్థల యూనియన్ల సమన్వయ కమిటీ సిపిఎస్‌టియు నిర్ణయించింది. ప్రతి ప్రభుత్వరంగ సంస్థలోనూ ఐదు సంవత్సరాల ఒప్పందాన్ని ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో సహా సాధించేందుకు పోరాటాలు జరపాలని పిలుపునిచ్చింది.

ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ఎగ్జిక్యూటివ్స్‌కు పే + 78.2% డి.ఎ. పై లెక్కించి ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చాయి. నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా ఇదే విధంగా ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. కానీ బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. ఎగ్జిక్యూటివ్స్‌కు పే + 68.8% డి.ఎ. పై మాత్రమే ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చింది. నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా దీనినే అమలుచేయాలని చూస్తున్నది.

బిఎస్ఎన్ఎల్ రిక్రూటీస్‌కు ఇపిఎఫ్ స్కీములో భాగంగా పెన్షన్ స్కీమును అమలు చేస్తున్నామని యాజమాన్యం చెప్పింది. బిఎస్ఎన్ఎల్‌లో విలీనమయిన ఉద్యోగులకు ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలులోకి వచ్చిన విధంగానే పెన్షన్ రూల్స్ మెరుగుపరచాలి. ఇందుకు అనుగుణంగా డిఓటి 4-5-2009న ఆర్డర్సు ఇచ్చింది. కానీ ఆ తరువాత ఈ ఆర్డర్సు అమలును ఆపివేసింది. పెన్షనర్సుకు 50% డి.ఎ. మెర్జర్ ఇంతవరకూ అమలుచేయలేదు.

సమాన పనికి సమాన వేతనం సూత్రం ప్రకారం క్యాజువల్, కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగుల కనీస వేతనంతో సమంగా వేతనాలు చెల్లించాలి. కానీ బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం ఇందుకు అంగీకరించటం లేదు.

30-10-2008న ప్రమోషన్ పాలసీ ఒప్పందంపై సంతకాలు అయినప్పటికీ ఇంతవరకూ అమలు చేయలేదు. పే ఎనామలీస్ పరిష్కారానికి అనుకూలంగా కమిటీ రిపోర్టు ఇచ్చి చాలాకాలం అయినప్పటికీ అమలు చేయలేదు.

ప్రైవేటీకరణను దశలవారీగా అమలుచేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వం మరియు యాజమాన్యాలు కార్మిక వ్యతిరేక వైఖరితో వ్యవహరిస్తున్నాయి. ఉన్నతస్థాయి ఎగ్జిక్యూటివ్స్‌కు వేతనాలు అధికంగా పెంచి నాన్ ఎగ్జిక్యూటివ్స్ పట్ల వివక్షత ప్రదర్శించి కార్మిక వ్యతిరేక వైఖరితో వ్యవహరిస్తున్నాయి.

ఈ సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం జరగకుండా చేసేందుకు బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం, కొన్ని యూనియన్ల నాయకులను చట్టవిరుద్ధంగా ప్రోత్సహిస్తున్నది.

ఈ పరిస్థితిలో బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమించాలి. యాజమాన్యం తన మొండివైఖరిని విరమించి, డిమాండ్స్‌కు అంగీకరించేలా చేయాలి. ఇందుకోసం ఆగస్టు 11న భారీస్థాయిలో ధర్నాలు చేయాలని, ఆగస్టు 19-20 రెండు రోజులు సమ్మె చేయాలని బిఎస్ఎన్ఎల్ యూనియన్ల ఐక్యవేదిక పిలుపు నిచ్చింది. బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరూ ఈ పోరాట కార్యక్రమాలలో పాల్గొని డిమాండ్స్ పరిష్కారానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

అభినందనలతో

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**.............................................. జిల్లా శాఖ**

**గమనిక:** 11-8-2009న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ ........................ వద్ద జరుగు ధర్నాలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.